ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 230
మంగళవారం 01 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

# పౌరసేవల్లో డేటా అనలటిక్స్..

## పాలనలో కొత్త శకానికి చంద్రబాబు శ్రీకారం



- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రజల అభిప్రాయాలు, డేటా ఆధారంగా పౌరసేవలు మెరుగుపరచాలని సీఎం ఆదేశం
- పారిశుధ్యంపై రాజీ లేదని, సంక్షేమ హాస్టళ్లలో నెలకోసారి పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని సూచన
- ప్రభుత్వ శాఖల సేవలు, ధ్రువపత్రాల జారీ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరగాలని నిర్దేశం
- వెలిగొండ తరహాలో ప్రతి కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం పెంచాలని పిలుపు
- నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోవాలని ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)

ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు, డేటా అనలటిక్స్‌ను విశ్లేషించడం ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌరసేవలను మరింత మెరుగుపరచాలని, అవసరమైన మార్పులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో 'రియల్ టైమ్ గవర్నెన్స్' (ఆర్టీజీ)పై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం,

# వెలిగొండపై మాటల యుద్ధం..

## జగన్ కు లోకేశ్ కౌంటర్

- వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం... టీడీపీ, వైసీపీ విమర్శల పర్వం
- నీళ్లు లేకుండానే జగన్ ప్రాజెక్టును ప్రారంభించారంటూ లోకేశ్ ఎద్దేవా
- తొలి దశ పూర్తి చేసి నల్లమల సాగర్‌లోకి నీటిని విడుదల చేసిన చంద్రబాబు
- తన తండ్రి, తన ఘనతేనంటూ ముందురోజు పోస్ట్ పెట్టిన జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)



ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటు నెల్లూరు, కడప జిల్లాల్లోని పలు వెనుకబడిన ప్రాంతాల దశాబ్దాల కలను సాకారం చేసే వెలిగొండ ప్రాజెక్టు, ఇప్పుడు తెలుగుదేశం, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కేంద్రంగా మారింది. మంత్రి నారా లోకేశ్.. వైసీపీ అధినేత జగన్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం తెలిసిందే.

# జగన్ ఎన్ని కుట్రలు చేసినా స్థానిక సంస్థల ఎన్నికలు ఆగవు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)

బీసీ రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాపై కేసులు వేస్తుండటంపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైకాపా అధినేత జగన్ ఎన్ని కుట్రలు పన్నినా స్థానిక సంస్థల ఎన్నికలు ఆగవన్నారు. పాత ఓటర్ల జాబితా ప్రకారమే ఎన్నికలకు వెళ్లనున్నట్లు చెప్పారు. ధైర్యం ఉంటే పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. స్థానిక ఎన్నికల విషయంలో జగన్‌ది ద్వంద్వ వైఖరి అని దుయ్యబట్టారు. ఏకగ్రీవాలను కూడా అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని కుట్రలు చేసినా తమను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నరన్నారు. రాష్ట్రంలోని అన్ని నీటి ప్రాజెక్ట్‌లను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు.

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)

రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని



పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 గణాంకాల

# అమెరికాతో ఉద్రిక్తతలు: భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు

## ప్రధాని మోదీతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రత్యేక భేటీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 31)

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్న ఇరాన్-అమెరికా వివాదం పరిష్కారానికి భారత్ చొరవ చూపాలని ఇరాన్ నాయకత్వం అభ్యర్థించింది. కిర్గిజ్‌స్థాన్ వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ తనకున్న దౌత్యపరమైన

# కుల, మతాల్ని రాజకీయాలకు వాడుకుంటున్న వైకాపా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)


కుల, మతాల్ని స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవడం వైకాపా నాయకులకు వెన్నతో పెట్టిన విద్యని తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో మత మార్పిళ్లు యథేచ్ఛగా జరిగాయని.. అప్పట్లో జగన్ తర్వాత నంబర్-2గా ఉన్న విజయసాయిరెడ్డే స్వయంగా ఈ విషయాన్ని చెప్పారని గుర్తుచేశారు. ఉమామహేశ్వరరావు ఆదివారం ఓ వీడియో విడుదల చేశారు. "తన మతం మార్చాలని జోగి రమేష్ కుటుంబం చూసిందని ఆయన కోడలు మేఘన ఇటీవల వివరించారు. ఇప్పుడు హిందూ దేవాలయాలు, సంప్రదాయాల గురించి మాట్లాడుతున్న వైకాపా నాయకుడు మల్లాది విష్ణు లాంటి వాళ్లు.. గత ప్రభుత్వంలో

# నింగినంటుతున్న నిత్యావసరాల ధరలు నియంత్రణలో ప్రభుత్వం విఫలం: బొత్స



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)

రాష్ట్రంలో బియ్యం, పంచదార, గ్యాస్, ఉల్లిపాయలు సహా నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిపోయాయని, ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని శాసనమండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్యుడి మనుగడ కష్టతరంగా మారిందన్నారు. విశాఖ లాసెన్స్‌బే కాలనీలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో బొత్స మాట్లాడారు. ఇష్టారాజ్యంగా జీవోలు మార్చేస్తూ పరీక్షలు రాయకుండా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం గురించి గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం విశాఖ విమానాశ్రయ సిబ్బందికి ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోయిందని ప్రశ్నించారు. శాసనసభకు రాకపోతే సభ్యత్వాలు రద్దు చేస్తామంటున్న స్పీకర్.. చేతనైతే రద్దు చేయాలని సవాల్ విసిరారు. దీనిపై రాజ్యాంగబద్ధంగా ముందుకు సాగుతామన్నారు. వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి



# సింధు జలాలపై తీర్పు.. కోర్టుకు ఆ పరిధిలేదన్న భారత్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 31)

సింధు జలాల ఒప్పందంపై ప్రపంచబ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు ఇచ్చిన తీర్పును భారత్ తోసిపుచ్చింది. ఈ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైనదిగా పేర్కొంది. సింధు జలాల ఒప్పందం తాత్కాలిక నిలుపుదల కొనసాగుతుందని స్పష్టంచేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రపంచ బ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడానికి న్యూదిల్లీ చెప్పిన కారణం సహేతుకంగా, రద్దుకు సమర్థనీయంగా లేదని పేర్కొంది. జలాల ఒప్పందం పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచిం చింది. అలాగే, జమ్మూ కశ్మీర్‌లో నిర్మిస్తున్న హైడ్రోఎలక్ట్రిక్ పనుల పై పరిమితులు విధించి ంది. దీనిపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ

# రెండ్రోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

- సెప్టెంబర్ 1, 2 తేదీల్లో వైఎస్ జగన్ పులివెందుల పర్యటన
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్
- ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తండ్రికి నివాళులు
- పర్యటనలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండనున్న మాజీ సీఎం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 31)

వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో ఈ పర్యటన జరగనుంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో జగన్ పాల్గొననున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జగన్ పులివెందుల చేరుకుంటారు.

మొదటి పేజీ తరువాయి

## పౌరసేవల్లో డేటా అనలటిక్స్..

అల్లూరి విమానాశ్రయం వంటి కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారని, ఇదే స్ఫూర్తిని ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ కొనసాగించి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు తాను 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో 20 సార్లు పాల్గొన్నానని గుర్తుచేశారు. ఇదే క్రమంలో సంక్షేమ హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని నిర్దేశించారు.

ప్రతి నెలా మొదటి ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులను హాస్టళ్లకు ఆహ్వానించి, అక్కడి పరిస్థితులు, భోజనం, తాగునీటి సౌకర్యాలపై వివరించాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయన్నారు. అదేవిధంగా అన్నా క్యాంటీన్ల ద్వారా అన్నార్తులకు సాయం అందించే దాతలను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వంలోని అన్ని శాఖలు తమ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించాలని చంద్రబాబు ఆదేశించారు. రెవెన్యూ సహా అన్ని విభాగాలు ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లోనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీకృత సేవల విధానం ద్వారా ప్రజలకు వేగంగా నిర్ణయాలు అందేలా చూడాలని అన్నారు. పనితీరు ఆధారంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో బాధ్యులకు ర్యాంకులు ఇవ్వాలని, లోటుపాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగంలో 'అవేర్' వేదిక ద్వారా రాష్ట్రంలోని సాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి, రైతులకు అవసరమైన సూచనలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రకృతి సేద్యం చేసే రైతులను పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.70 లక్షల ఎకరాల భూమిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వెలిగొండపై మాటల యుద్ధం..

నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో, "ఆ విజువల్స్‌ను దగ్గరగా చూడండి" అంటూ కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. "2024లో వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. నీళ్లు లేని ఒక నీటిపారుదల ప్రాజెక్టును ప్రారంభించారు. ఇలాంటి ఫేక్ ప్రారంభోత్సవం వైసీపీకే సాధ్యం!" అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం 2024 మార్చిలో సొరంగాలు పూర్తి చేసిన సందర్భంగా నీటి ప్రవాహం లేకుండానే ప్రారంభోత్సవం జరిపిందని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం నిజంగా నీటిని విడుదల చేసిందని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.కాగా, జగన్ నిన్న ఒక సుదీర్ఘ పోస్ట్‌లో వెలిగొండ ప్రాజెక్టు ఘనత తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డిది, తన ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కీలకమైన సొరంగాల పనులను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, టీడీపీ హయాంలో పనులు నెమ్మదిగా సాగాయని విమర్శించారు. ఈ పోస్టుకు కౌంటర్‌గానే లోకేశ్ తాజా విమర్శలు చేశారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి, నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. తొలి విడతగా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయడంతో, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు చెందిన సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది.

## కుల, మతాల్ని రాజకీయాలకు వాడుకుంటున్న వైకాపా

గుడుల మీద జరిగిన దాడుల గురించి కనీసం నోరెత్తలేదు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించి తిరుమల క్షేత్రం పవిత్రతను దెబ్బతీశారు. హిందువుల మనోభావాలతో ఆడుకున్నారు" అని ఆయన మండిపడ్డారు.

## నింగినంటుతున్న నిత్యావసరాల ధరలు నియంత్రణలో ప్రభుత్వం విఫలం: బొత్స

మరో కేఏ పాల్ అని, ఏది నచ్చితే అదే మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వరుసగా నాలుగు క్యాబినెట్ సమావేశాలకు ఎందుకు రాలేదని బొత్స ప్రశ్నించారు. సమావేశంలో మాజీ మంత్రి కన్నబాబు, వైకాపా నేత కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండ్రోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

అనంతరం భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ఆ రోజు రాత్రికి పులివెందులలోని తన నివాసంలోనే బస చేస్తారు.ఇక సెప్టెంబర్ 2వ తేదీన ఉదయం పులివెందుల నివాసం నుంచి బయలుదేరి 7:45 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, తండ్రి సమాధి వద్ద నివాళులర్పిస్తారు. వర్ధంతి కార్యక్రమం పూర్తయిన అనంతరం జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రతీ ఏటా వైఎస్సార్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలకు జగన్ హాజరై నివాళులు అర్పించడం తెలిసిందే.

## అమెరికాతో ఉద్రిక్తతలు: భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు

సంబంధాలను ఉపయోగించాలని ఆయన మోదీని కోరారు.

ఈ సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ.. కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్నందుకు భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా దౌత్య మార్గాన్ని విడనాడి యుద్ధ మార్గాన్ని ఎంచుకుందని, ఆ దేశంలోని కొన్ని శక్తులు ఈ వివాదం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. చర్చలు, పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న ఆయన, ఇతర దేశాలు యుద్ధం వైపు వెళ్లకుండా నిరోధించేందుకు భారత్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై ప్రధానమంత్రి మోదీ స్పందిస్తూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇరాన్‌తో భారత్ తన దృఢమైన సంబంధాలను కొనసాగించిందని గుర్తుచేశారు. పెజెష్కియాన్‌ను శాంతికాముకుడిగా అభివర్ణించిన మోదీ, శాంతి స్థాపనలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కొందరు యుద్ధం ద్వారా లబ్ధి పొందాలని చూస్తారన్న విషయాన్ని అంగీకరిస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, తుదకు శాంతే విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధిలోని లారక్ ద్వీపంలో ఇరాన్ లాంచర్లపై అమెరికా దాడి చేయడం, దానికి ప్రతిచర్యగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణులను ప్రయోగించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ రవాణా, సముద్రయాన రంగాల్లో భారత్‌తో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పష్టం చేసింది.

## సింధు జలాలపై తీర్పు.. కోర్టుకు ఆ పరిధిలేదన్న భారత్

శాఖ వెంటనే స్పందించింది. ఈ మధ్యవర్తిత్వ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైందని, భారత్ సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు చెప్పే అర్హత గానీ, అధికార పరిధి గానీ దానికి లేదని స్పష్టంచేసింది. ఈ కోర్టును మొదటి నుంచీ భారత్ గుర్తించలేదని, దాని విచారణలకు ఎప్పుడూ హాజరుకాలేదని తెలిపింది. కాబట్టి ఆ న్యాయస్థానం ఇచ్చే తీర్పులు ఏవీ చెల్లవని, భారత్ చేపట్టే ప్రాజెక్టులపై వాటి ప్రభావం ఉండదని తేల్చిచెప్పింది.

**ఏమిటీ ఒప్పందం?**

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందనే కారణంతో 2025 ఏప్రిల్‌లో భారతదేశం ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఉగ్రవాదాన్ని శాశ్వతంగా అణచివేసే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ ఉండదని భారత్ స్పష్టం చేసింది.

## పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

## కుంభగిరిలో మార్మోగిన రామనామ స్మరణ
## వైభవంగా శ్రీ రామాలయ శంకుస్థాపన





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 31)

అట్లూరు మండలం కుంభగిరి గ్రామంలో శ్రీ రామాలయ నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన మహోత్సవం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో ముగిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన ఈ దేవాలయ శంకుస్థాపన పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె. శివశంకర్ ఆహ్వానం మేరకు ఈ పవిత్ర కార్యక్రమానికి బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శంకుస్థాపన స్థలంలో నిర్వహించిన ప్రత్యేక హోమాలు, పూజాధికాల్లో పాల్గొని ఆమె తొలి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గ్రామంలో రామాలయ నిర్మాణం తలపెట్టడం అత్యంత శుభపరిణామమని, గ్రామస్తులందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్మాణాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. రాముడి దివ్య ఆశీస్సులతో కుంభగిరి గ్రామం సుభిక్షంగా విలసిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్ని సుబ్బారావు, తిరువీధి హుస్సైనమ్మ, సుబ్బారావు, నాగేంద్ర, కార్యదర్శి చంద్రలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రామనామ స్మరణలతో కుంభగిరి గ్రామం మారుమోగింది. కార్యక్రమం అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె. శివశంకర్ ఆధ్వర్యంలో విచ్చేసిన ముఖ్య అతిథి నారిశెట్టి సుప్రజను, ఇతర ప్రముఖులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రామాలయ నిర్మాణానికి ఆర్థికంగా, మానసికంగా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శంకుస్థాపన పూజల్లో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి
### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 31)

వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై మొత్తం 117 ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదుల పై చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నిష్పక్షపాతంగా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని చట్ట పరిధిలో పరిష్కరించగల ప్రతి ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించాలి. నిర్ణీత గడువులోగా చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి. బాధితుల సమస్యలను సానుభూతితో విని న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె ప్రకాష్‌బాబు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్ సుధాకర్, డిటిసి డీఎస్పీ అబ్దుల్ కరీం, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత
## జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధీ మీనా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 31)

ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత, ప్రజల సంతృప్తికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధీ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆమె ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలో తగిన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని, వాస్తవ సమాచారంతోనే నివేదికలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రజలు సులభంగా తమ అభిప్రాయాన్ని నమోదు చేసేలా కనిపించే ప్రదేశాల్లో క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే ప్రజలు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చని తెలిపారు. ప్రజలు అందించే ప్రతి స్పందన అధికారిక పీజీఆర్ఎస్ వ్యవస్థకు చేరి సేవల మెరుగుదలకు ఉపయోగపడుతుందని, ప్రజల సూచనలు ప్రభుత్వానికి విలువైనవన్నారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, శివ రామిరెడ్డి, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఎస్ఎస్ఏ ఏసీపీ అనురాధ, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.












ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

01.09.26 మంగళవారం

## మార్కాపురం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 31)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా సమయం తక్కువ ఉన్నప్పటికీ మూడు, నాలుగు రోజుల కాల వ్యవధిలో జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేసి వెలుగొండ ప్రాజెక్ట్ నీటి విడుదల ఏర్పాట్లు, ▶4లో

## సిఎం చంద్రబాబు, తన తండ్రి పూల సుబ్బయ్యను మార్కాపురం జిల్లా ప్రజలు మర్చిపోరు

### భావోద్వేగ ప్రసంగం చేసిన పూల సుబ్బయ్య కుమార్తె విలాసిని

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 31)**

వెలిగొండ ప్రాజెక్టు కోసం ఉద్యమించిన తన తండ్రి పూల సుబ్బయ్యను ▶4లో





## భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ

# 30 ఏళ్ల కల సాకారం

- వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం
- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు..4 లక్షల మందికి తాగునీరు
- జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం
- 2028లో రెండోదశ పూర్తి...మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు
- పూల సుబ్బయ్య కుమార్తెలు విలాసిని, సునందలను సభా వేదికపై సత్కరించిన సిఎం చంద్రబాబు
- మార్కాపురం దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 31)**

మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడెక్టు వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు వదిలారు. (తరువాయి 4లో...)








## ఈ ప్రాంత ప్రజల పాలిటి దైవం చంద్రబాబు

### వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 31)**





ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన వెలిగొండ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం జిల్లాలోని అన్ని ప్రాంత ప్రజలు విశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అడిగితే వరాలు ఇచ్చేది దేవుడని, అడక్కుండానే వరాలు ఇచ్చే దేవుడు చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. మొన్న ఈ ప్రాంతానికి మార్కాపురం ప్రత్యేక జిల్లా, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అత్యంత క్లిష్టమైన వెలిగొండ ప్రాజెక్టును తొలి దశ పూర్తి చేసి ముఖ్యమంత్రి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారన్నారు. ఇక త్వరలో హార్టికల్చర్ హబ్ ద్వారా మార్కాపురం జిల్లాలో కొత్త వెలుగులు నింపనున్నారని, తద్వారా ఈ ప్రాంత రైతులు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. ఈ ప్రాంతానికి ఇన్ని చేసిన చంద్రబాబునాయుడు ప్రజలందరికీ దైవం అని అన్నారు. ప్రసంగం ముగిసిన వెంటనే సభా వేదిక పై మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాదాభివందనం చేశారు.



## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

### ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 31)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దోర్నాల మండలం, గంటావానిపాలెం వద్ద వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి జలహారతి, పైలాన్ ఆవిష్కరించి, గేట్లు ద్వారా నీటిని విడుదల చేసి, ప్రజావేదికలో ముఖ్యమంత్రి పాల్గొని అనంతరం విజయవంతంగా పర్యటనను ముగించి బయలుదేరారు. పర్యటనకు ముందు హెలిప్యాడ్, వివిపి రూట్, హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతం నుండి జల హారతి జరిగే ప్రదేశం, పైలాన్, గేట్లు, ప్రజావేదిక ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాలను గుంటూరు రేంజ్ ఐజి, జిల్లా ఎస్పీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ▶4లో



## వెలిగొండ ప్రాజెక్టు పూర్తి.. మూడు దశాబ్దాల కల సాకారం

### సవాళ్లు, అవరోధాలను అధిగమించి కృష్ణా జలాలు నల్లమల సాగర్‌కు

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 31)**



వెలుగొండ ప్రాజెక్టు ఎన్నో సవాళ్లు, అవరోధాలను అధిగమించి నేడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వేగవంతంగా పూర్తి చేసి కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు సాకారం కావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని మంత్రి తెలిపారు. 1995లో కోర్టు సమస్యలు, అనుమతులు పరిష్కారమైన అనంతరం 1996లో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని, అయితే మూడు దశాబ్దాలు గడిచినా ప్రాజెక్టు పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి, 2026లోపు ప్రాజెక్టును పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రి ప్రతి 15 నుంచి 20 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షించారని మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెలుగొండ ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థిక శాఖకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు.

#### కఠినమైన పనులను రెండేళ్లలో పూర్తి చేశాం

వెలుగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు ప్రాంతానికి చేరేందుకు అత్యంత క్లిష్టమైన పనులను రెండేళ్లలో పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. కొల్లం వాగు వద్ద సుమారు 1.80 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు చేపట్టి, అవసరమైన హైడ్రాలిక్ రెగ్యులేటర్లు, సుమారు 3,250 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టులో అత్యంత క్లిష్టమైన సొరంగ పనుల్లో భాగంగా 4,924 మీటర్ల సొరంగ నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేశామని చెప్పారు. సొరంగాలకు అవసరమైన లైనింగ్ పనులను కూడా వేగవంతం చేసి 6,988 మీటర్ల లైనింగ్ పనులను లక్ష్యానికి ▶4లో

# భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ

# 30 ఏళ్ల కల సాకారం

**30 ఏళ్ల క్రితం భూమిపూజ.. నేడు ప్రారంభం**

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ మార్కాపురం చెన్న కేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగాం. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మాట ఇచ్చాం. ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మను తరలించాం. ఇక సంపద సృష్టిస్తాం. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం**

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. "ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తాం. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర." అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

**వెలిగొండకు 2019లో గ్రహణం.. 2024లో విముక్తి**

2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టింది. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొరగా చెల్లింపులు చేశారు. ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో ప్రజల్ని, రైతుల్ని మోసం చేసిన వ్యక్తుల్ని ఏం చేయాలి. రెండు సొరంగాలు మొత్తం తిరిగానని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఇవ్వలేదు. పనులు చేసేశామని చెప్పి బుకాయించటం తప్పు. ఫేక్ మాటలు చెప్పే వ్యక్తుల్ని, మోసం చేసిన వారి గురించి ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలి. గొడ్డలి పార్టీ హయాంలో సొరంగాల్లో టీబీఎం యంత్రం ఇరుక్కుపోవడంతో పనులు పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేసి ఇప్పుడు కృష్ణా జలాలను అందించింది. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడతాం. చెడును ఖండించాలి. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు.


**మార్కాపురంలోనూ 2028 కృష్ణా పుష్కరాలు**

వెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్-2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి-కావేరి అనుసంధానం జరగాలని, మహానది-గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భజలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని చంద్రబాబు అన్నారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకూ రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఓట్లు ఆశించి కాదు, మార్పు ఆశించి పనిచేస్తున్నామని, ఎన్నికల కోసం కాదు, ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

**సంప్రదాయ పంచెకట్టుతో ఉల్లాసంగా..**

తెలుగు సంప్రదాయ పంచె కట్టుతో వెలిగొండ సొరంగాల ద్వారా వచ్చిన కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చారు. కృష్ణా జలాలు పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర జలాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులపై చల్లి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులకూ, ప్రజలకూ ముఖ్యమంత్రి అభివాదం చేశారు. దివంగత పూలసుబ్బయ్య కుటుంబ సభ్యుల్ని ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు పనిచేసిన అధికారులు, ఉద్యోగాలు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సహా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## మార్కాపురం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు




వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో కూడా దగ్గర ఉండి ఏ ఒక్క నిర్వాసితులకి అన్యాయం జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించటంలో, నిర్వాసితుల పునరావస కాలనీలకు సంబంధించి పనులు, ఇంటి పట్టాలు, ప్రాజెక్టు నీరు విడుదల పనులు చకచకగా పూర్తి చేయటంలో మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు కీలక పాత్ర పోషించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన బందోబస్తు ఏర్పాట్లు తొందరగా పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ విజయ సునీత ముఖ్యమంత్రి పర్యటన ఎప్పటికప్పుడు రాత్రింబగళ్ళు యంత్రాంగం, ప్రాజెక్టు ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి రాత్రింబగళ్లు వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదలకు కృషి చేశారు. గతంలో ఏ కలెక్టర్ కూడా రాత్రింబగళ్లు పనిచేయలేదు. మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ప్రాజెక్టు పని కోసం రాత్రింబగళ్లు కష్టపడటం చూసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా వీరిని అభినందించారు.

## సిఎం చంద్రబాబు, తన తండ్రి పూల సుబ్బయ్యను మార్కాపురం జిల్లా ప్రజలు మర్చిపోరు

, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మార్కాపురం జిల్లా ప్రజలు పోలేరని పూల సుబ్బయ్య కుమార్తె విలాసిని అన్నారు. సోమవారం వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తారని గాని, తాము ఆ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చూస్తామని గాని అనుకోలేదన్నారు. తమ కుటుంబం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మార్కాపురం జిల్లా తరహాలోనే ప్రతి జిల్లాను సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని ఆమె సభా వేదిక పై తెలియజేశారు. అనంతరం పూలసుబ్బయ్య ఇరువురు కుమార్తెలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి గౌరవంగా సత్కరించారు.

## పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన





సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బందోబస్తు విజయవంతంగా పూర్తి చేసినందుకు జలహారతి, ప్రజా వేదిక, రూట్, ట్రాఫిక్, బందోబస్తు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకుని విధులను నిర్వర్తిస్తే, ఏ కార్యక్రమం అయిన విజయవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమైందని తెలిపారు. పర్యటనను విజయవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలియజేసి, అలాగే సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# వెలిగొండ ప్రాజెక్టు పూర్తి.. మూడు దశాబ్దాల కల సాకారం

అనుగుణంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

**ఆగిపోయిన టీబీఎంను బయటకు తీసి పనులకు మార్గం సుగమం**

వెలుగోడు సొరంగంలో సుమారు 11.8 కిలోమీటర్ల వద్ద నిలిచిపోయిన టీబీఎంను బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టమైన సవాలుగా నిలిచిందని మంత్రి చెప్పారు. గతంలో ఐదేళ్లపాటు నిలిచిపోయిన టీబీఎంను న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన మార్గదర్శకత్వంతో రెండేళ్లలోనే బయటకు తీసుకువచ్చామని తెలిపారు. సుమారు 1,900 టన్నుల బరువున్న టీబీఎంను 175 మీటర్ల మేర సొరంగం బయటకు తీసుకురావడం ద్వారా సొరంగ పనులకు మార్గం సుగమమైందని, ఫలితంగానే నేడు కృష్ణా జలాలు వెలుగోడు ప్రాజెక్టు ద్వారా ముందుకు సాగుతున్నాయని మంత్రి వివరించారు.

**ఫీడర్ కెనాల్స్‌కు రూ.462 కోట్లతో పునరుద్ధరణ**

వెలుగోడు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే ఫీడర్ కెనాల్స్ పరిస్థితి గతంలో దారుణంగా ఉండేదని మంత్రి తెలిపారు. కాల్వల్లో పెద్ద గుంతలు ఏర్పడి, వాటి ద్వారా నిర్ణీత సామర్థ్యంలో నీటిని తరలించే పరిస్థితి లేకపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఫీడర్ కెనాల్స్ అభివృద్ధి, లైనింగ్ పనులకు రూ.462 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. పనులు ప్రారంభించిన అనంతరం 5.3 కిలోమీటర్ల సీసీ వర్క్, 11 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశామని చెప్పారు. దీంతో నల్లమల సాగర్‌కు నీటిని సమర్థవంతంగా తరలించే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**నిర్వాసితుల త్యాగాలకు కృతజ్ఞతలు**

వెలుగొండ ప్రాజెక్టు కోసం తమ భూములు, ఆస్తులను త్యాగం చేసిన నిర్వాసితులకు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి త్యాగాలు, సహకారం లేకుండా ఇంతటి మహత్తరమైన ప్రాజెక్టు సాకారం కావడం సాధ్యం కాదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తితో ఈ ప్రాంత రైతులకు సాగునీటి భరోసా లభించడంతో పాటు, నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు చేరుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైతుల కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందని, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిమ్మల రామానాయుడు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం తమ భూములు, ఆస్తులను త్యాగం చేసిన నిర్వాసితుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. వెలిగొండ నిర్వాసితులకు పునరావాసం, పునరావాస ప్యాకేజీ (ఆర్‌అండ్‌ఆర్) కింద సుమారు రూ.900 కోట్ల నిధులను చెల్లించినట్లు మంత్రి తెలిపారు. నిర్వాసితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నిధులను అందించామని చెప్పారు. నిర్వాసితుల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి తెలిపారు. నిర్వాసితులకు ఇప్పటికే అందించిన రూ.900 కోట్లకు అదనంగా మరో రూ.169 కోట్లను కూడా అందించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రి చూపుతున్న చిత్తశుద్ధికి వారి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**వెలిగొండను జాతికి అంకితం చేసిన ఘనత చంద్రబాబుదే**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయడంతో కృష్ణా జలాలు నల్లమల సాగర్‌కు చేరుతున్నాయని మంత్రి తెలిపారు. గతంలో ప్రాజెక్టుల ప్రారంభం పేరుతో కేవలం ప్రచార కార్యక్రమాలు నిర్వహించారని విమర్శించారు. అయితే నేడు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా వాస్తవంగా నీరు ప్రవహిస్తూ రైతుల భూములను తడుపుతోందని పేర్కొన్నారు. మాటలతో కాదు.. నీటితోనే అభివృద్ధిని చూపిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని మంత్రి అన్నారు.

**హంద్రీనీవా నుంచి వెలిగొండ, పోలవరం వరకు జలవనరులపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి విషయంలో కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. గత ఏడాది హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.3,850 కోట్లు ఖర్చు చేసి సుమారు 725 కిలోమీటర్ల మేర కృష్ణా జలాలను తరలించేలా పనులను ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రస్తుతం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను తరలిస్తున్నామని తెలిపారు. గోదావరి వరద జలాలను రాష్ట్రంలోని అవసరమైన ప్రాంతాలకు తరలించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను రాష్ట్రవ్యాప్తంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

**ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి నీరు.. అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రిజర్వాయర్లు, కాలువలు, ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జలాలను తరలిస్తూ వ్యవసాయ రంగానికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తితో ప్రకాశం, నెల్లూరు, కడప తదితర ప్రాంతాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలకు మరింత భరోసా ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల భూములను సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## 2030 నాటికి హెచ్ఐవీ రహిత సమాజమే లక్ష్యం



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 31)**

2030 నాటికి దేశం, రాష్ట్రం, జిల్లాలో ఒక్క హెచ్ఐవీ-ఎయిడ్స్ కేసు కూడా నమోదు కాకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ బీవీ సాగర్ అన్నారు. యువత భాగస్వామ్యంతోనే హెచ్ఐవీ నిర్మూలన సాధ్యమన్నారు. సోమవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాకాని పాలెం, గురకయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలు, అద్దంకి పారిశుద్ధ్య కార్మికులు, సింగరాయకొండ కేఆర్‌కే డిగ్రీ కళాశాలలో హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాధితుల పట్ల వివక్ష చూపరాదని, వారి వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, ప్రధానోపాధ్యాయులు ఎం వినయ్ ప్రసాద్, ఎల్ సుజాత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ బాజీ హుస్సేన్, హెల్ప్ ప్రోగ్రామ్ మేనేజర్ బి దుర్గా సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు

## ఎమ్మెల్యే పై కిడ్నాప్ దుష్ప్రచారానికి తెర

**హత్యాయత్నం కేసులో బెంగళూరు డాక్టర్ అరెస్ట్**
**14 రోజుల రిమాండ్ విధించిన మైదుకూరు మెజిస్ట్రేట్**
**పోలీసుల చట్టబద్ధ అరెస్టును 'కిడ్నాప్' గా చిత్రీకరించే ప్రయత్నం విఫలం**



**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 31)**

స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఆయన తనయుడు రవికుమార్‌ల పై సోషల్ మీడియాలో జరిగిన కిడ్నాప్ దుష్ప్రచారానికి తెరపడింది. బెంగళూరుకు చెందిన డాక్టర్ రవిప్రకాష్‌ను మైదుకూరు పోలీసులు హత్యాయత్నం కేసులో చట్టబద్ధంగా అరెస్ట్ చేసినట్లు తేలింది. కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉప్పుగుంటపల్లె గ్రామానికి చెందిన మురళీ యాదవ్ పై గత నెలలో బెంగళూరు రాజరాజేశ్వరీ నగర్‌కు చెందిన డాక్టర్ రవిప్రకాష్ హత్యాయత్నం చేయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్‌లతో కేసు నమోదైంది.

**అరెస్ట్ - డ్రామాకు తెర**

ఈ కేసు విచారణలో భాగంగా మైదుకూరు పోలీసులు ఆదివారం బెంగళూరుకు వెళ్లి నిందితుడు డాక్టర్ రవిప్రకాష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, పోలీసులు అరెస్ట్ చేయడాన్ని అడ్డుపెట్టుకుని, ఆయన భార్య సబీనా ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించి, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మరియు ఆయన కుమారుడు కిడ్నాప్ చేయించారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారు. సోమవారం మైదుకూరు పోలీసులు నిందితుడు డాక్టర్ రవిప్రకాష్‌ను స్థానిక మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## మహిళా భద్రత, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు



**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 31)**

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా మైదుకూరు పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, సీఐ రమణారెడ్డి పర్యవేక్షణలో మైదుకూరు ఎస్ఐ కె వెంకటరమణ స్థానిక ప్రజలతో సమావేశమై మహిళా భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన అప్రమత్తతపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆపద సమయంలో ధైర్యంగా ఉంటూ పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అనంతరం పట్టణంలో పెరిగిపోతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడుకోవచ్చని, నాణ్యమైన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. అలాగే రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, లాటరీల పేరుతో వచ్చే మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులను అస్సలు నమ్మవద్దని హెచ్చరించారు. బ్యాంకింగ్ రహస్య వివరాలు, పిన్ నంబర్లు, ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లయితే వెంటనే పోలీసులను గానీ, లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను గానీ సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర

# కరువు సీమ ప్రకాశం జిల్లాలో కృష్ణమ్మ పరవళ్లు

**30 ఏళ్ల క్రితం పునాది వేసిన చంద్రబాబే నేడు ప్రారంభించడం చరిత్రాత్మకం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 31)**

పశ్చిమ ప్రకాశం ప్రజల మూడు దశాబ్దాల నిరీక్షణకు వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవంతో తెరపడిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. కరువు నేలపై కృష్ణమ్మ పరవళ్లు తొక్కడం ప్రకాశం జిల్లా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం వెలుగొండ ప్రాజెక్టుకు పునాది వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే నేడు ప్రాజెక్టును ప్రారంభించడం చారిత్రాత్మకమన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని గంటవానిపల్లి సమీపంలో వెలుగొండ ఫీడర్ కెనాల్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణాజలాలకు జలహారతి ఇవ్వడం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం సాకారమైన వేళకు ప్రతీక అని ఏలూరి అన్నారు. నీటిలోకి దిగి కృష్ణమ్మకు హారతి ఇచ్చి పసుపు, కుంకుమ, చీర సమర్పించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆకాంక్షలకు మరింత గౌరవం చేకూర్చారని తెలిపారు.




**ప్రకాశం జిల్లాకు వరప్రదాయిని**

వెలుగొండ ప్రాజెక్టు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వరప్రదాయినిగా మారనుందని ఏలూరి అన్నారు. తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందనుందని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం కలగనుందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫ్లోరైడ్ నీటిని తాగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు శాశ్వత విముక్తి కల్పించనుందని అన్నారు. సురక్షిత తాగునీరు అందుబాటులోకి రావడంతో ప్రజల ఆరోగ్య సమస్యలు తగ్గడంతోపాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.వెలుగొండ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఏలూరి తెలిపారు. కేవలం 48 రోజుల్లో రూ.768 కోట్ల ఆర్అండ్ఆర్ పరిహారాన్ని పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నిర్వాసితుల కళ్లల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టిందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం వెలుగొండ పనులను పూర్తి చేయకుండా, నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా కేవలం డ్రామా ఆడిందని ఏలూరి విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పశ్చిమ ప్రాంత ప్రజలు ఇన్నేళ్లు ఎదురు చూడాల్సి వచ్చిందన్నారు.

**2019లో వెలిగొండకు గ్రహణం**

2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టు పనులకు గ్రహణం పట్టిందని ఏలూరి ఆరోపించారు. సీఎం చంద్రబాబు హయాంలో వేగంగా సాగిన పనులను నిలిపివేసి ప్రాజెక్టు భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు వెలుగొండపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులను వేగవంతం చేశారని తెలిపారు.

**వలసలకు ఇక చరమగీతం**

వెలిగొండ నీరు అందుబాటులోకి రావడంతో పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో వలసల కష్టాలకు చరమగీతం పాడే రోజులు వచ్చాయని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. కరువు కారణంగా ఏటా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఇకపై ఉండదని చెప్పారు. సాగునీరు అందడంతో భూములు సస్యశ్యామలం అవుతాయని, రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. కరువు నేలపై ఇక సిరుల పంటలు పండుతాయి.. రైతు కుటుంబాల్లో వెలుగులు నిండుతాయి.. యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. వెలుగొండ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, పశ్చిమ ప్రకాశం ప్రాంత ఆర్థిక, సామాజిక ముఖచిత్రాన్ని మార్చే ప్రాజెక్టు అని అభివర్ణించారు.

**చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

మూడు దశాబ్దాల క్రితం వెలుగొండకు పునాది వేసి, ఇప్పుడు అదే ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించే స్థాయికి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. వెలిగొండను పూర్తి చేయడం ద్వారా సీఎం చంద్రబాబు తన మాటకు కట్టుబడి పనిచేసే నాయకుడని మరోసారి నిరూపించారని పేర్కొన్నారు. గంటవానిపల్లి సమీపంలో జరిగిన జలహారతి కార్యక్రమంలో గిరిజన మహిళలు, చిన్నారులు సంప్రదాయ నృత్యాలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలకడం ప్రజల ఆనందానికి ప్రతిబింబమని ఏలూరి అన్నారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన ఈ రోజు పశ్చిమ ప్రకాశం ప్రజల జీవితాల్లో మరుపురాని రోజుగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# సత్వర న్యాయానికి లోక్ అదాలత్

**డీఎల్ఎస్ఏ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రామ్‌గోపాల్**
**సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**
**కడప జిల్లాలో గత రికార్డును అధిగమించేలా కేసుల పరిష్కారానికి కృషి**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 31)**



ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విస్తృతంగా సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపడుతున్నామని డీఎల్ఎస్ఏ చైర్మన్, కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి రామ్‌గోపాల్ తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కోర్టు సముదాయంలోని తన ఛాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రామ్‌గోపాల్ పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తోపాటు డిఎల్ఎస్ఏ సెక్రెటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ నెల 19న జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో గతంలో కంటే అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలనే లక్ష్యంతో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, చట్టాలపై న్యాయ అవగాహన కల్పించడం, సత్వర న్యాయం అందించడం న్యాయ సేవా సంస్థల ప్రధాన లక్ష్యాలని రామ్‌గోపాల్ వివరించారు. ఈ లక్ష్యాల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిల్లో న్యాయ సేవా సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు.

**ఏడీఆర్ ద్వారా సత్వర పరిష్కారం...**

కోర్టుల్లో సాధారణ న్యాయ ప్రక్రియ ద్వారా కేసుల పరిష్కారానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రజలు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీటిలో ప్రజలకు సుపరిచితమైన లోక్ అదాలత్ ముఖ్యమైనదని తెలిపారు. సివిల్ కేసులతో పాటు రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**జూలై లోక్ అదాలత్‌లో 1,05,798 కేసుల పరిష్కారం...**

2026 జూలై 11న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో కడప జిల్లాలో సుమారు 1,05,798 కేసులు పరిష్కారమయ్యాయని రామ్‌గోపాల్ తెలిపారు. ముఖ్యంగా చిన్నచిన్న క్రిమినల్ కేసులు, రాజీకి అవకాశం ఉన్న వివిధ క్రిమినల్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కడప జిల్లా రెండో స్థానాన్ని సాధించిందని వెల్లడించారు. ఈ విజయానికి జిల్లా యంత్రాంగం, కలెక్టర్, ఎస్పీ, న్యాయవాదులు, బార్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు అందించిన సహకారం ఎంతో కీలకమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**గత రికార్డును అధిగమించడమే లక్ష్యం**

సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో గతంలో పరిష్కరించిన కేసుల సంఖ్యను అధిగమించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ప్రజలు తమకు సంబంధించిన రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని కోరారు.

**ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

లోక్ అదాలత్‌లు, న్యాయ సేవలు, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని రామ్‌గోపాల్ అన్నారు. ఒక ఉపన్యాసం ద్వారా సమాచారం పరిమిత సంఖ్యలో ప్రజలకు చేరే అవకాశం ఉన్నప్పటికీ, మీడియా ద్వారా లక్షలాది మందికి సమాచారం చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. గతంలో మీడియా అందించిన సహకారాన్ని అధిగమిస్తూ సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ గురించి ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను కోరారు. ప్రజలకు ఉపయోగపడే న్యాయ విజ్ఞాన సదస్సులు, లోక్ అదాలత్‌లు, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల ద్వారా కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో మీడియా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సత్వర, సులభమైన న్యాయం అందించడమే లక్ష్యంగా సెప్టెంబర్ 12 జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు డీఎల్ఎస్ఏ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రామ్‌గోపాల్ తెలిపారు.

## తుది పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 31)**



బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం నందు 2026 గ్రామ పంచాయతీలకు నిర్వహించే 2 వ సాధారణ ఎన్నికలకోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి గారిచే ఆమోదించబడిన 12 గ్రామ పంచాయతీలలో ఉన్న 132 పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల చేసినట్లు మండల ఎంపిడిఓ కె.ధనలక్ష్మి తెలిపారు.ఇ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని 12 పంచాయతీ లలోని 132 పోలింగ్ కేంద్రల్లో అభ్యంతరాలు ఏమి రాకపోవడంతో తుది కేంద్రలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కొరిశపాడు మండల కమిటీలు ఎన్నిక





**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఆగస్టు 31)**

మండలంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా తేళ్ల ప్రసాద్ మాదిగ, ఎంఎస్ పి మండల అధ్యక్షుడిగా పాలపర్తి సురేష్ ఎన్నికయ్యారు. అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి తేళ్ల శ్రీనివాసరావు మాదిగ అధ్యక్షతన, మండల ఇన్‌చార్జి తేళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి సొట్ట నరేంద్రబాబు మాదిగ, విశిష్ట అతిథులుగా పాలడుగు రమేష్ మాల, ఎల్‌ఐసీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు, దళితులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమాలను వివరించారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి డప్పులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎన్ఆర్ షాపింగ్ మాల్‌ను సందర్శించిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, నాగేంద్ర

### మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజకు షాపింగ్ మాల్ యజమానుల ఘన సన్మానం
### శ్రావణ మాసం సందర్భంగా గ్రాండ్ లక్కీ డ్రా నిర్వహణ
### విజేతలకు బహుమతుల ప్రధానం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 31)

బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో ఉన్న 'పీఎన్ఆర్ షాపింగ్ మాల్' (అభిరామ్ శారీ మందిర్ అండ్ కిడ్స్ వేర్)ను బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, నాగేంద్ర సందర్శించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మాల్‌లో రూ.2,500ల విలువ చేసే దుస్తులు కొనుగోలు చేసిన వినియోగదారులకు ప్రత్యేక లక్కీ డ్రా కూపన్లు కేటాయించారు. పీఎన్ఆర్ ఫౌండేషన్ అండ్ బిల్డర్స్ యజమాని, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ కమిటీ చైర్మన్ పెసల నాగరాజ ఆధ్వర్యంలో 10 రకాల ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, నాగేంద్ర చేతుల మీదుగా లక్కీ డ్రా కూపన్లను ఓపెన్ చేశారు. మొదటి, రెండవ, మూడవ స్థానాలతో పాటు మొత్తం 10 రకాల బహుమతులను విజేతలైన మహిళలకు వారి చేతుల మీదుగా అందజేశారు.

**ప్రజాసేవలోనూ, వ్యాపారంలోనూ పీఎన్ఆర్ శైలి అభినందనీయం**

అనంతరం చైర్మన్ సుప్రజ మాట్లాడుతూ పీఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా గడిచిన 10 ఏళ్లుగా బద్వేల్ ప్రాంతంలో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని కొనియాడారు. వ్యాపారంలో నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే కాకుండా, కష్టమర్లకు ఇలాంటి బహుమతులు ఇవ్వడం వల్ల ప్రజల్లో వారిపై నమ్మకం, అభిమానం పెరుగుతాయని పేర్కొన్నారు. శ్రావణ మాసంలో మహిళలకు ఇటువంటి ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్న పీఎన్ఆర్ షాపింగ్ మాల్ వ్యాపారపరంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర దంపతులను పీఎన్ఆర్ షాపింగ్ మాల్ యజమాని పెసల నాగరాజ కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి, శ్రావణ మాస చందన తాంబూలాలను అందజేశారు. బహుమతులు పొందిన విజేతలు షాపింగ్ మాల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి ట్రెజరర్ దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా గౌరవ సలహాదారులు వల్లంకొండు ధనలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాదంశెట్టి నారాయణ, తోట రాము, బిజెపి నాయకులు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొని లక్కీ డ్రా కూపన్లను తీసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.














## కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసిన వలేటివారిపాలెం తహశిల్దార్‌ను సస్పెండ్ చేయాలి
### సుజన్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలను బేఖాతరు చేసిన వలేటివారిపాలెం తహశిల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ అన్నారు. ఈరోజు ఒంగోలు కలెక్టరేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద బాధితులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా కావలి మండలం అదవి రాజుపాలెం నకు చెందిన కప్పల రవీంద్రరావు రెండు వివాహాలు చేసుకున్నాడని,అతను ప్రభుత్వ ఉద్యోగిఐ ఉన్నాడని, అయితే అతని మరణాంతరం ప్రభుత్వము నుండి అతని రావలసిన పరిహారాలు మొత్తం, రెండో భార్య కుటుంబానికి అక్రమ పద్ధతిలో చేసుకున్నారని, రెండో భార్య కుమారులు చనిపోయిన అతను నెల్లూరు జిల్లాకు చెందినవారైతే, అతని ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలంలో అక్రమ పద్ధతిలో తీసుకున్నారని, తీసుకున్న దానికి వలేటివారిపాలెం మండలం రెవెన్యూ సిబ్బంది సహకరించారని ఆయన అన్నారు. అదేవిధంగా వీటిపై ఏప్రిల్ నెలలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే, వాటిపై విచారణ జరిపి న్యాయంగా రావలసిన వారికి అప్ప చెప్పాలని స్వయంగా జిల్లా కలెక్టర్ డిఆర్ఓకు ఆదేశాలు జారీచేస్తే, డిఆర్ఓ మండల తహశిల్దార్ ను రెండుసార్లు పిలిపించుకొని విచారించిన ఈరోజు వరకు వలేటివారిపాలెం తహశిల్దార్ వాటిపై స్పష్టత ఇవ్వలేదని ఆయన వాపోయారు. స్వయంగా జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం ఏర్పాటు చేసి, త్వరితగితిన బాధితులకు న్యాయం జరగాలని చెప్తుంటే, వలేటివారిపాలెం తహశిల్దార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని సుజన్ మాదిగ అన్నారు. స్వయంగా జిల్లా రెవెన్యూ అధికారి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను రద్దు చేయాలని తహశిల్దార్ కు చెప్పిన ఇంతవరకు వాటిని అమలు చేయలేదని ఆయన అన్నారు. అనంతరం బాధితులతో జిల్లా కలెక్టర్ ని కలిసి వలేటివారిపాలెం తహశిల్దార్ పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు తత్తూరి ఆనంద్ మాదిగ, మందా సుధాకర్ మాదిగ, కవిల సింగయ్య మాదిగ, కొలకలూరి బాలాజీ మాదిగ, బాధితులు కప్పల మాలతి తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ భూమిపూజ ఆహ్వాన పత్రిక విడుదల చేసిన మండవ మురళీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పునఃనిర్మాణానికి సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సోమవారం ఒంగోలు నగరంలోని కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మార్నేని రాఘవేంద్రరావు తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఏపీ జేఏసీ అమరావతి పిలుపుమేరకు ఉద్యమ కార్యాచరణ నోటీసు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)


ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ కేంద్రంలో జిల్లా కలెక్టర్‌కు ఉద్యమ కార్యాచరణ నోటీసు అందజేశారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయడంతో పాటు పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే నియమించి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి చైర్మన్ జి. ఆంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో ప్రకాశం జిల్లాలోని ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కులు సాధించే వరకు ఐక్యంగా ఉద్యమించాలని, కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఉద్యోగి బాధ్యతగా ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు. కలెక్టరేట్ రెవెన్యూ ఉద్యోగులు, ఏపీఎస్ఆర్టీసీ, కోఆపరేటివ్, సచివాలయ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, మహిళా, రిటైర్డ్ ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ప్రధాన డిమాండ్లు: డీఏ బకాయిల విడుదల, పీఆర్సీ అమలు, పీఆర్సీ కమిషన్ నియామకం, ఐఆర్ ప్రకటన, సచివాలయ ఉద్యోగుల పదోన్నతులపై చర్యలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా కార్యదర్శి పోలయ్య, ట్రెజరర్ బాలసుబ్రమణ్య కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఊతకొలు శ్రీనివాసరావు, ప్రశాంత్, రాము, డ్రైవర్స్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్న కుమార్, వీఆర్ఏ సంఘం ఎలీషా, ఉమెన్ వింగ్ సెక్రటరీ ఎన్. శ్రీదేవి, లావణ్య, అనంతలక్ష్మి, హసీనా, హరిత, మీనా, మేరీ గౌరీ, సీఐటీయూ సెక్రటరీ జి. శ్రీనివాసులు, ఏఐటీయూసీ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, హెడ్‌మాస్టర్స్ సంఘం వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.





## మైదుకూరు సీవీఏపీయూ కార్యాలయంలో ప్రజాదర్బార్
### అర్జీలను స్వీకరించిన యంగ్ ప్రొఫెషనల్ వినోద్ కుమార్ పువ్వాడి
### సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులతో సమన్వయం






(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 31)

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరులోని సీవీఏపీయూ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్ వినోద్ కుమార్ పువ్వాడి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వివిధ సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ పువ్వాడి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ అర్జీని నమోదు చేసి, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ఆయా విభాగాల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి, పీజీఆర్ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యమని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## వినాయక చవితి నవరాత్రులకు శ్రీకారం
## ఒంగోలు సీతారాంపురంలో ఘనంగా మండప భూమి పూజ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

నగరంలోని 27, 30 డివిజన్ల పరిధిలో ఉన్న సీతారాంపురం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద గణపతి నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు సోమవారం కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా అంకురార్పణ చేశారు. గత 33 సంవత్సరాలుగా ఇక్కడ వినాయక చవితి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ సంవత్సరం భాద్రపద మాస చవితి పండుగను పురస్కరించుకుని ఆలయంలో ముందుగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ వేద మంత్రోచ్చారణల నడుమ నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పప్పు శ్రీనివాసరావుతో పాటు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కమిటీ ప్రతినిధులు నక్క ప్రసాద్, పినిశెట్టి సురేష్, బేతనముడి సాయికుమార్, ఇందుర్తి పవన్ విగ్నేష్, వాకాటి వెంకటేష్, పాపిశెట్టి సురేంద్ర, దనిశెట్టి సురేష్, నారాయణ, రాజు, రవి, శివ రామకృష్ణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 31)
యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్రపుశాల గ్రామం నుండి బస్సు, బోలోర వాహనం కలిపి 100 మందితో వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగారపు చెన్నయ్య, పిట్టమల్ల బోర్రయ్య, దూదేకుల జాన్ వలి, దూదేకుల సిద్దయ్య, పట్టేపరుపు సుబ్బయ్య, మండ్ల నాగయ్య, దారా నాగేశ్వరరావు, దళిత నాయకులు మామిళ్ల ఏసయ్య, మామిళ్ళ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు

### టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, దోర్నాల, ఆగస్టు 31)
దశాబ్దాల కలను సాకారం చేస్తూ కరవు నేలకు జలధార అందిస్తూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి, నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి అశేషంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క లికూటమి నాయకుడికి, కార్యకర్తకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించడంలో మీ అందరి కృషి, పట్టుదల, సమన్వయం, అంకితభావం, ఐక్యత ఎంతో ప్రశంసనీయం. ఇదే స్ఫూర్తితో, ఇదే ఐక్యతతో, ఇదే ఉత్సాహంతో ముందు ముందు జరిగే పార్టీ కార్యక్రమాలలో కూడా మనమందరం కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ సహకారం, మీ అండదండలు, మీ నిబద్ధత ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ మరోసారి యర్రగొండపాలెం నియోజకవర్గ కూటమి కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## టెట్ రద్దు కోసం ఛలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)
యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు యుటీఎఫ్ భవన్ నందు రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, పెన్షన్ ఫోరమ్ నాయకులు డి వీరాంజనేయులు, మండల నాయకులు కార్యకర్తలు ౹జు రద్దు కోసం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన టెట్ నిర్వహిస్తామని సంఘాలు డిమాండ్ చేస్తే ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసింది కానీ అందులో ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు అని ఉంది కానీ సాధారణ టెట్కు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టెట్కు ఏ మాత్రం తేడా లేదని ఉపాధ్యాయుల ఆకాంక్ష మేరకు మార్కులు తగ్గించలేదని ఆఫ్లైన్లో కూడా నిర్వహించడం లేదని తెలియజేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు పదోన్నతుల కొరకు నిర్వహించే డిపార్ట్మెంట్ ఎగ్జామ్స్ మాదిరిగా క్వాలిఫై మార్క్స్ కమ్యూనిటీ వారీగా కాకుండా అందరికీ ఒకేలా 40 శాతం ఉండాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్య దర్శి అబ్దుల్ హై మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 (1) సవరణ చేసేలా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్షలలో అర్హత మార్కులు తగ్గించాలి. ఉపాధ్యాయుల కోరిక మేరకు పరీక్ష ఆఫ్లైన్లో నిర్వహించాలి. ఉపాధ్యాయులకు వారు బోధిస్తున్న సబ్జెక్టులలో మాత్రమే పరీక్ష నిర్వహించాలి. రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలన్నారు. పైన తెలిపిన డిమాండ్స్ తో సెప్టెంబర్ 3వ తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమం విజయవంతం కోసం ప్రకాశం జిల్లా నందలి నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జి శేషయ్య, వెంకట్రావు, ఉమ మహేశ్వరి, డి వీరాంజనేయులు, ప్రభాకర్రెడ్డి, తాత వెంకటేశ్వర్లు, దార్ల శీను, కాట్రగడ్డ నరసింహారావు, సయ్యద్ బాషా, బ్రహ్మయ్య, తదితరులు హాజరయ్యారు.

# చరిత్ర అవలోకనం నాడు నేడు మోస పోయింది కరువు పీడిత, ఫ్లోరిన్ పీడిత ప్రజలే



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 31)
కరువు పీడిత మరియు ఫ్లోరిన్ పీడిత ప్రాంతాల విముక్తి కోసం నాడు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ఈ మహోద్యమంలో భాగంగా 19.3.1953న నాటి నెల్లూరు జిల్లా పామూరులో 20 వేల మందితో గొప్ప బహిరంగ సభ జరిగింది. ఆ బహిరంగ సభలో తరిమెల నాగిరెడ్డి పాల్గొన్నారు. సాగునీరు తాగునీరుకు సంబంధించిన ప్రాజెక్టులపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో గాని, అనంతరం ఉభయ కమ్యూనిస్టు పార్టీలలో గాని ఏకాభిప్రాయం కొరవడటం ప్రజల కు శాపంగా మారింది. ఇది సోమశిల ప్రాజెక్ట్ నిర్మాణం, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పైన వ్యక్తం అయింది. ఏదేమైనా ఆనాడు ఉవ్వెత్తున ఎగసిన ప్రజా ఉద్యమాలకు, ప్రభుత్వాలు తలవంచక తప్పలేదు. 1954లో కమ్యూనిస్టులు ఇచ్చిన నినాదం నందికొండ ప్రాజెక్టును, ప్రభుత్వం సవరించి వారి ప్రాధాన్యతను తగ్గించేందుకు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్గా నామకరణం చేసింది. 1955లో అప్పటి ప్రధాని నెహ్రూ ఈ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేశారు. 12 సంవత్సరాల తర్వాత మానవ నిర్మిత అతి పెద్ద ప్రాజెక్టుగా నాగార్జునసాగర్ 1967లో నిర్మాణం పూర్తి చేసుకోగా, సాగరు డ్యాం నుండి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నీటిని వదిలి ప్రారంభోత్సవం చేశారు. తొలుత మద్రాసుకు తాగునీటి సౌకర్యం కోసం ఉద్దేశించిన కృష్ణా పెన్నారు ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. కరువు పీడిత ప్రాంతాలను, ప్రజలను వదిలి కేవలం మద్రాస్ త్రాగునీటి కోసమై రూపొందించిన కృష్ణ పెన్నార్ ప్రాజెక్టును కమ్యూనిస్టులు తీవ్రంగా వ్యతిరేకించారు. నాడు ఉమ్మడి నెల్లూరు మరియు ప్రకాశం జిల్లా కరువు పీడిత ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు, సాగర్ కుడి కాలువ నిర్మాణం ద్వారా కరువు పీడత ప్రాంతాలను విముక్తి చేస్తారన్న వారి ఆనందం ఆ తరువాత ఆవిరైంది. కరువు పీడిత ప్రాంతాలను కరువు రక్కసి నుండి, ఫ్లోరిన్ బారి నుండి విముక్తి చేయడానికి ఉద్దేశించిన కుడి కాలువను పెన్నా దాకా పొడిగించవలసి ఉండగా, కురిచేడు వద్ద సాగర్ కుడి కాలువను వైండప్ చేశారు. తద్వారా నికర జలాల మీద హక్కు కలిగిన ఈ ప్రాంత ప్రజలకు పాలకులు తీరని ద్రోహం చేశారు. అప్పటి ప్రభుత్వం రెండవ దశలో కుడికాలువ పొడిగింపును చేపడతామన్న మాటలను కమ్యూనిస్టు ఉద్యమ నేతలు అంగీకరించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తీరని కష్టాలను మిగిల్చింది. కరువు పీడిత ప్రజానీకానికి, ప్రాంతానికి ద్రోహం జరిగింది. ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. గత 67 ఏళ్లుగా తీవ్రమైన కరువు కాటకాలకు గురైన ప్రజలు వలస బాట పట్టారు. ఫ్లోరిన్ బాధిత ప్రజలుగా అనేకమంది తనువు చాలించారు. పాలకులకు వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల ఆసక్తి గానీ, పేదల పట్ల దయా జాలి ఉండదు. అది వారి క్రూర స్వభావానికి నిదర్శనం. సహజంగా కమ్యూనిస్టులకు పేదల పట్ల, వారి ప్రయోజనాల పట్ల ఎనలేని ప్రేమ ఉంటుందని, వాళ్ళ హక్కుల కోసం, ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగించి పోరాడుతుంది అనేది నానుడి.. కానీ 1967లో పాలకుల మాటలు విని ఆనాటి కమ్యూనిస్టు ఉద్యమం పేద ప్రజానీకంకు ద్రోహం చేసింది. ప్రధానంగా ఆరోజు ప్రజాప్రతినిధులుగా పేరెన్నికగన్న వారిలో ప్రముఖులుగా 19 55 నుండి 1983 వరకు గుజ్జుల ఎల్లమందారెడ్డి, కోటపాటి గురుస్వామి రెడ్డి, సూరా పాపిరెడ్డి, సానికొమ్ము పిచ్చిరెడ్డి, పూల సుబ్బయ్య, దీవి శంకరయ్య తదితరులు ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత సాగర్ కుడికాలువ పొడిగింపును పెన్నా దాకా పొడిగించి కరువు పీడిత ప్రాంతాలను విముక్తి చేయాలన్నది ఒక ప్రచార కార్యక్రమం గా మాత్రమే మిగిలింది తప్ప అందుకు అవసరమైన ప్రతిఘటన, మహోద్యమాన్ని అటకెక్కించారు. ఆ తర్వాత కొంతకాలం తెలుగు గంగ నుండి కొర్తి కనుమ ద్వారా కనిగిరి, పీసి పల్లి కరువు పీడిత గ్రామాలకు నీరు ఇవ్వాలని ప్రచారము చేశారు. అనంతరం పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలో కరువు ఫ్లోరైడ్ ప్రాంతాలు ప్రజల చిరకాల వాంఛగా ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టు సాధన కోసం1983 నుండి కమ్యూనిస్టులు ప్రజలను సమీకరించి పోరాడుతున్నారు. ఈ కృషిలో కొందరు మేధావులు, అభ్యుదయ వాదులు, అంకితభావం కలిగినటువంటి వారు సాగర కుడి కాలువ పొడిగింపు ఆశ లేదు. కనుక ప్రత్యామ్నాయంగా ఏదైనా మరొక మార్గం ఉందా అనేది పరిశోధించారు. దీని ఫలితమే నికర జలాలు కాకపోయినా, వరద జలాలను శ్రీశైలం డ్యామ్ నుంచి టన్నెల్ ద్వారా రప్పించి , ప్రకృతి పరంగా సహజసిద్ధమైన మూడు కొండలు అనగా కాకర్ల, గొట్టిపడియ, సుంకేసుల గ్యాప్ లను భర్తీ చేయడం ద్వారా ఒక పెద్ద జలాశయాన్ని నిర్మాణానికి అవకాశం ఉందని అధ్యయనంలో తేల్చారు. ఇందులో పూల సుబ్బయ్య నాటి తెలుగు గంగ ఓ ఎస్ డి రాష్ట్ర చీఫ్ ఇంజనీరుగా ఉన్న డాక్టర్ కే శివరామకృష్ణయ్య గారి తోడ్పాటుతో ఈ ప్రాజెక్టుకు సంబంధించినటువంటి క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించటంలో, అలానే ఈ ప్రాంత ప్రజలను పదేపదే ప్రభుత్వాలు దగ్గరికి తీసుకెళ్లటంలో, వినతి పత్రాలు అందించుటలో గణనీయమైన కృషి చేశారు. కనుకనే నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పూల సుబ్బయ్య పేరుతో వెలుగొండ ప్రాజెక్టుగా నామకరణం చేసి జీవో ప్రకటించింది. కాని సమగ్ర ప్రాజెక్టు నివేదికను 1994లో మాత్రమే ప్రభుత్వం ఖరారు చేసారు. ఈ ఆలోచనని కార్యరూపంలో పెట్టేందుకు ప్రజల వద్దకు ఉద్యమకారులు వెళ్లారు. క్షేత్రస్థాయిలో అనేక వేదికల ద్వారా ప్రధానంగా, రైతులు, విద్యార్థుల్లో,యువకుల్లో, మేధావుల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ప్రజాభిప్రాయాన్ని కూడగట్టారు. ఆనాడు ఉన్న ఉద్యమ శక్తి కనుగుణంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఆ తర్వాత ఆలస్యంగా నైనా లెఫ్ట్ పార్టీలు ఉమ్మడిగా ఈ ఉద్యమంలో చేరాయి. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాడు ప్రాజెక్టు వ్యయం 1990 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. తిరిగి 2004 అక్టోబర్ 27 ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి భూమి పూజ చేసి 1750 కోట్లు వ్యయ అంచనాతో నిర్మాణ పనులు మొదలుపెట్టారు. 2004 నుండి 2026 మధ్యకాలంలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి, ఆగస్టు 31న శ్రీశైలం డ్యాం నుండి వెలుగొండకు ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు ట్రయిల్ రన్ నిర్వహిస్తున్నారు. ఇది ఎంతైనా హర్షించదగ్గ విషయం. అయితే ఇప్పటికే నిర్వాసితుల సమస్యలు సంపూర్ణంగా పరిష్కారం కాలేదు. కరువు పీడిత ప్రాంతాలైన కొన్ని మండలాలను ఇప్పటికీ ప్రాజెక్టు పరిధిలో చేర్చలేదు. సాగర్ కుడి కాలువ క్రింద కరువు పీడత ప్రాంతాలైన మాచర్ల దర్శి పొదిలి కనిగిరి కందుకూరు ఉదయగిరి ప్రాంతాలు ఉన్నాయి. నాడు ప్రజలకు జరిగిన నష్టాన్ని ఇప్పటి ప్రభుత్వం సరిదిద్దుతుందని ప్రజలు ఆశించారు. నాడు మహోద్యమంగా సాగిన, కమ్యూనిస్టుల హయాములో నికర జలాలపై హక్కు కలిగి, పెన్నా నది వరకు కుడికాలువ పొడిగింపును సాధించలేకపోయిన ఈ తప్పిదాన్ని, కేవలం వరద జలాల ఆధారంగా నిర్మాణమైన వెలుగొండ ప్రాజెక్టుతో సరిపెట్టుకోవలసి వచ్చింది ఈ ప్రాంత ప్రజలు. ఏమైనా ప్రజానీకానికి చరిత్ర ఒక పాఠం నేర్పింది..

**పరిష్కరించవలసిన సమస్యలు ఇవే....**

నిర్వాసితుల సమస్యలను పూర్తిగా వెంటనే పరిష్కరించాలి. కరువు మండలాలను వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలి. సాగర కుడి కాలువ రెండో దశ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలి . ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కుడి కాలువ కురిచేడు వరకు వచ్చి ఆగి ఉన్నది. 59 కిలోమీటర్లు తవ్వడం ద్వారా కాలువను పెన్నా నది వరకు పొడిగిస్తే కనిగిరి ఉదయగిరి నియోజకవర్గం త్రాగునీరు సాగునీరు సమస్య పరిష్కారం అవుతుంది. వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పీసీపల్లి మండలాన్ని చేర్చాలి. తద్వారా సాగునీరు, త్రాగునీరు సమస్య పరిష్కారం లభిస్తుంది. ఫ్లోరిన్ నుండి విముక్తి కలుగుతుంది. వెలుగొండ సప్లై చానల్స్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని సాగునీటి చెరువులను మరియు పందువగండి, గొల్లపల్లి, మోపాడు, నక్కల గండి రిజర్వాయర్లను సాగర్ నీటితో నింపాలి. ప్రధానంగా కనిగిరి పెద్ద చెరువు, నాగుల చెరువులనందలి ఆక్రమణలనువెంటనే తొలగించాలి.ఈ రెండు చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా అభివృద్ధి చేయాలి.

## అట్టహాసంగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 31)
మార్కాపురం జిల్లాలోని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సోమవారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీ, సహచర శాసనసభ్యులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న మార్కాపురం, ప్రకాశం జిల్లాల ప్రజలకు శాశ్వత ఉపశమనం కలిగేలా చంద్రబాబు సారథ్యంలో వెలిగొండ ప్రాజెక్ట్ రూపుదిద్దుకున్నదని తెలిపారు. సుమారు 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి త్రాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు 1996లో చంద్రబాబు శంకుస్థాపన చేశారని, తిరిగి ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు నిర్మాణంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోగా, అంతా తానే చేసినట్లు జగన్ చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని నాగేశ్వరరావు అన్నారు. మూడు దశాబ్దాల ప్రజల ఎదురుచూపులు ఫలించాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు వేగంగా పూర్తిచేసి మొదటి ఫేజ్ పనులను ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. కందుకూరు ప్రాంతంలోని రాళ్లపాడు రిజర్వాయర్, పాలేరు నదికి కూడా వెలిగొండ ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలను తీసుకువచ్చే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. రైతుల కోసం ఒక్కొక్క సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తూ, చంద్రబాబు నాయుడు గారు అపర భగీరధురడిలా మారారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు.









## మాజీ సిఎం జగన్ వైఎస్సార్ జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 31)
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సెప్టెంబర్ 1, 2 తేదీల్లో కడప (వైఎస్సార్) జిల్లాలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 2న ఇడుపులపాయలో జరగనున్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించనున్నారు. సెప్టెంబర్ 1 మధ్యాహ్నం 12 గంటలకు జగన్ పులివెందుల చేరుకుంటారు. అనంతరం భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. రాత్రికి పులివెందులలోని తన నివాసంలో బస చేస్తారు. సెప్టెంబర్ 2 ఉదయాన్నే పులివెందుల నుంచి బయలుదేరి ఉదయం 7.45 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, వైఎస్సార్కు నివాళులర్పిస్తారు. అనంతరం అక్కడ నుండి తిరుగు ప్రయాణమవుతారు.

# అంబేద్కర్ విగ్రహ స్థాపనను అడ్డుకొని మాలపల్లిని అంధకారం చేసిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

**కారంచేడు మండలం రంగప్పనాయుడుపాలెంలో**
**అంబేద్కర్ విగ్రహ స్థాపనను అడ్డుకొని అంధకారం చేసిన దేశం "కమ్మ" ని వారు**
**అగ్రకుల విగ్రహాలకు లేని రూల్స్ అంబేద్కర్ విగ్రహానికా**
**అంబేద్కర్ విగ్రహ దిమ్మను పరిశీలించిన దళితనేత నీలం**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 31)**

పర్చూరు దేశం ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ఇలాకాలో అంబేద్కర్ విగ్రహ స్థాపనను అడ్డుకొని మాలపల్లి అంధకారం చేశారని అగ్రకుల విగ్రహాలకు లేని రూల్స్ అంబేద్కర్ విగ్రహాలకు మాత్రమే ఎందుకని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దేశం ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆదివారం రాత్రి కారంచేడు మండలం రంగప్పనాయుడు పాలెం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట అడ్డుకొని అగ్రకుల తెలుగుదేశం ఎమ్మెల్యే అనుచరులు పంచాయతీ నోటీసు వేలాడదీసిన ఘటనను పరిశీలించారు. తదనంతరం నీలం అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ విదేశాలలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని గౌరవిస్తూ ఉంటే అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతున్న ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ పట్ల అంటరానితనం పాటిస్తున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రంగప్పనాయుడుపాలెం మాలపల్లి లో వీధిలైట్లు వెలగకుండా చేశారన్నారు. రంగప్ప నాయుడుపాలెం సర్వే నెంబర్ 255 సోనపోరం బోకు భూమిలో అరసెంటు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయదలుచుకుంటే ఎమ్మెల్యే తన అనుచరులతో హైకోర్టులో పిటిషన్ వేయించారన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేస్తున్న కమిటీ సభ్యులపై కారంచేడు పోలీసులను పంపించి భయాందోళనకు గురి చేశారని అన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు హైకోర్టు జిల్లా కలెక్టర్ ను స్థలం పరిశీలించాలని ఈ నెల 18వ తారీకు తెలుపగా దానిని కూడా పచ్చనేతలు అడ్డుకున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పర్లాంగు దూరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పర్మిషన్ ఉందేమో చూపించాలని పర్చూరు ఎమ్మెల్యేను నీలం ప్రశ్నించారు. ఇలాగే ఆరు నెలల క్రితం పరుచూరి ఎమ్మెల్యే అగ్రకుల కమ్మని సోషలిస్టులా కనిపించే ఏలూరీ సాంబశివరావు మార్టూరు మండలం దేగరమూడి అనే గ్రామంలో కూడా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట అడ్డుకొని అంబేద్కర్ విగ్రహాన్ని పంచాయతీ కార్యాలయంలో అక్రమంగా నిర్బంధించారని తన కులానికి చెందిన మార్టూరు సిఐ శేషగిరిరావు చే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు పూనుకున్న ఇద్దరు దళిత యువకులను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి ఎమ్మెల్యే ఏలూరీ అనుచరుల సమక్షంలో కాకి కోటింగ్ ఇప్పించారన్నారు.





తాము ఆందోళన చేసి బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసి అంబేద్కర్ విగ్రహ స్థాపనకు అనుమతులు ఇప్పించామని దళితనేత నీలం అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో అనుమతులు లేని ఎన్టీఆర్ వైయస్సార్ విగ్రహాలను ఎమ్మెల్యే ఏలూరి తొలగించాలన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో మలమహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య రంగప్ప నాయుడుపాలెం దళితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఇన్చార్జి డిఆర్ఓ లవన్నను స్థల పరిశీలన చేసి లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో రంగప్ప నాయుడుపాలెంలో దళిత యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల తరపున కలెక్టర్కి వినతి పత్రం అందజేసిన ఆల్ ఇండియా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, డిఎల్సి మెంబర్లు

**అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు**
**పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా**




**(షణ్ముఖ వెలుగు, నర్సరావుపేట, ఆగస్టు 31)**

అగ్రిగోల్డ్ బాధితులకు త్వరితగతిన, గరిష్టంగా న్యాయం జరిగేలా ఆస్తుల వేలం ప్రక్రియలో తగిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జిల్లా లీగల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్కు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా డిఎల్సి సభ్యులు రామాంజనేయులు వినతిపత్రంలోని పలు కీలక అంశాలను కలెక్టర్కు క్షుణ్ణంగా వివరించారు. ఆస్తుల వేలం ద్వారా బాధితులకు ఎక్కువ డబ్బులు వచ్చేలా ఈ క్రింది ప్రతిపాదనలను కమిటీ సభ్యులు కలెక్టర్ ముందుంచారు. రాజధాని పరిధిలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను పెద్ద మొత్తంలో కాకుండా, గజాల లెక్కన విక్రయిస్తే ఎక్కువ మంది కొనుగోలుకు ముందుకు వస్తారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న అగ్రిగోల్డ్ కంపెనీకి సంబంధించిన విలువైన భవనాలను స్క్వేర్ ఫీట్ల చొప్పున వేలం వేయడం ద్వారా మార్కెట్ ధర కంటే మంచి రేటు లభిస్తుందని వివరించారు. భారీ విస్తీర్ణంలో ఉన్న భూములను ఒకేసారి వేలానికి పెట్టకుండా, 5 ఎకరాలు లేదా 10 ఎకరాల చొప్పున చిన్న బిట్లుగా విభజించి వేలం వేస్తే ఎక్కువ మంది వ్యాపారులు, కొనుగోలుదారులు పాడుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు అందించే ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్లకు లేదా ఇతర ప్రభుత్వ ప్రయోజన కార్యక్రమాలకు అవసరమైన స్థలాలను ఈ అగ్రిగోల్డ్ ల్యాండ్స్ నుండి ప్రభుత్వం సేకరించి, ఆ మొత్తాన్ని బాధితులకు నేరుగా అందజేస్తే మరింత వేగంగా న్యాయం జరుగుతుందని కోరారు. కమిటీ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కృత్తికా శుక్లా ఈ సూచనలు చాలా బాగున్నాయని అభినందించారు. అగ్రిగోల్డ్ బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ఈ అంశాలన్నింటినీ తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తన వంతు పూర్తి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, బాధితులు, డిఎల్సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చెన్నైలో గృహ, పట్టణ పధకాల పై చర్చలు జరిపిన కమిటీ చైర్మన్ మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

సోమవారం ఉదయం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి చెన్నై నుంచి హెలికాప్టర్లో వచ్చి మార్కాపురం జిల్లాలో దోర్నాల మండలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభించి నీటిని విడుదలచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి హెలికాప్టర్లో చెన్నై వెళ్లి గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్ హోదాలో సాయంత్రం కమిటీ సభ్యులతో కలసి చెన్నైలో పట్టణ గృహ నిర్మాణం, వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పథకాల అమలు పై రాష్ట్ర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, చెన్నై మెట్రో డెవలప్మెంట్ ఆథారిటీ, హడ్కో, యన్బిసిసి, సిపిడబ్ల్యుడి, నేషనల్ హౌసింగ్, ఇండియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు గృహ పట్టణ పథకాలు, కార్యక్రమాలు, పనితీరు, పురోగతి పై ప్రతినిధులతో కమిటీ సభ్యులు చర్చలు జరిపారు. అలాగే హడ్కో, యన్.బి.సి.సి, సి.పి.డబ్ల్యు.డి, పనితీరుపై సమీక్ష, చెన్నై మెట్రోపోలిటిన్ డెవలప్మెంట్ ఆథారిటీ మునిసిపాలిటీల మానవ వనరుల సామర్థం, ఆదాయం, బడ్జెట్ గురించి, వారసత్వ మతపరమైన కాంచీపురం పట్టణ సుస్థిర అభివృద్ధి, రాష్ట్రంలోని మురికివాడల అభివృద్ధి, చెన్నైలోని వాహన రద్దీ గురించి కూడా చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు మరియు చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని వారికి ఎంపి మాగుంట తెలియజేశారు.

# శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం




**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఆగస్టు 31)**

ఇంకొల్లు మండలంలోని పావులూరు జేడ్పి హై స్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరికనపల్లి సత్యనారాయణ అధ్యక్షతన చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు విద్యార్థులకు శక్తి యాప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సభ్యులు కానిస్టేబుల్ కే సుబ్బారావు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే విద్యార్థినీలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా సమస్య వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112, 181,1091,1098 కు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అనగా చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల చట్టం గురించి మరియు మహిళల రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరికనపల్లి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్జీదారుల్లో భరోసా నింపాలి

**ప్రతి ఒక్కరికీ ప్రతి శాఖా జిల్లా కార్యాలయం నుండి ఫోన్ కాల్**
**ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**
**'మీకోసం' వినతుల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యం**
**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**
**సకాలంలో అర్జీల నాణ్యమైన పరిష్కారం**
**పీజీఆర్ఎస్కు 191 అర్జీలు**








**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 31)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' ద్వారా ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి అత్యున్నత ప్రాధాన్యమిచ్చి, వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం చూపాలని ప్రకాశం జిల్లా కలెక్టం పి రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి వెంకటరమణలతో కలిసి ఆయన ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 191 అర్జీలు నమోదయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వస్తున్న వినతుల పట్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా నమోదైనవి, నేరుగా కలెక్టరేట్లో అందజేసినవి, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చినవి, మండల స్థాయి వినతులు, పల్లె నిద్ర' వంటి ప్రత్యేక కార్యక్రమాలలో వచ్చిన ప్రతి ఒక్క అర్జీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి అర్జీదారునికి జిల్లా కార్యాలయం నుండే స్వయంగా ఫోన్ చేసి, అర్జీ నమోదైన వివరాలను తెలియజేస్తూ, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టమైన భరోసా కల్పించే ప్రక్రియను జిల్లా అధికారులు తక్షణమే ప్రారంభించాలన్నారు. కేవలం కింది స్థాయి సిబ్బంది ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా, జిల్లా స్థాయి అధికారులు స్వయంగా గ్రామాల్లో పర్యటించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను స్వయంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను కేవలం సాంకేతికంగా ముగించడం కాకుండా, ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితిలోగా నాణ్యమైన, సహేతుకమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల తమ స్థాయిలో పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, దానికి గల స్పష్టమైన కారణాలను అర్జీదారులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ సర్వేలో ప్రజల నుంచి అత్యుత్తమ సానుకూల అభిప్రాయం లభించేలా అధికారులు చురుగ్గా పనిచేయాలని, రీ ఓపెన్ అయ్యే అర్జీలను ప్రత్యేకంగా సమీక్షించి సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు. శాఖాపరంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలును నిరంతరం పరిశీలిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేసేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# మార్కాపురం జిల్లా పర్యటన దృశ్యమాలిక

